# మైనార్టీల సంక్షేమానికి ప్రత్యేక కృషి

- ఎమ్మెల్యే కాలె యాదయ్య, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డి
- ముస్లిం మైనార్టీలతో ఆత్మీయ సమ్మేళనం



చేవెళ్ల రూరల్ :ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల రూరల్, నవంబర్ 4 : మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రత్యేక కృషి చేస్తున్నారని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, బీఆర్‌ఎస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ల మండలం ఇబ్రహీంపల్లి పంచాయతీ పరిధిలో ముస్లిం మైనార్టీ సోదరులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నదని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ముస్లింల మద్దతు బీఆర్‌ఎస్‌కు ఇవ్వాలని కోరారు. అనంతరం చేవెళ్ల మండల ముస్లిం నాయకులు ఎమ్మెల్యే యాదయ్యను అధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తీర్మానం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శివప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట రంగారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింహులు, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు రమణారెడ్డి, కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ బాల్ రాజ్, బీఆర్‌ఎస్ మండల బీసీసెల్ అధ్యక్షుడు ఎదిరె రాములు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు శేరి శివారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శివనీలచింటు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, బీఆర్‌ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు రవికాంత్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు రామాగౌడ్, రైతు బంధు సమితి కౌకుంట్ల అధ్యక్షుడు నాగార్జున రెడ్డి, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శులు నరేందర్‌గౌడ్, హన్మంత్ రెడ్డి, సర్పంచ్‌లు శేరి స్వర్ణలతాదర్శన్, భీమయ్య, లావణ్యాశంకర్, జహంగీర్, వెంకటేశం గుప్తా, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ యాదగిరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫయాజ్, బీఆర్ ఎస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఘని, బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు శేఖర్, సివిల్ సప్లయ్ జిల్లా సభ్యుడు దండు రవీందర్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, బీఆర్‌ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు మద్దెల జంగయ్య, వంగ శ్రీధర్ రెడ్డి, శేరి రాజు, సాయినాథ్, రాంరెడ్డి, ఎల్లన్న, నర్సింహులు, మైనార్టీ నాయకుడు ఎంఏ బాసిత్, చేవెళ్ల జామ మసీద్ కమిటీ ప్రెసిడెంట్ అబ్దుల్ ఖాదర్, మల్కాపూర్ ఉప సర్పంచ్ సయ్యద్ జాఫర్, మైనార్టీ నాయకులు ఇక్రం, ఫయిం, ఫయాజ్ పాల్గొన్నారు.

### జోరుగా బీఆర్‌ఎస్ ప్రచారం

చేవెళ్ల మండల పరిధిలోని గ్రామాల్లో చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్యను గెలిపించాలని ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నా రు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షే మ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వే యాలని అభ్యర్థిస్తున్నారు. శనివారం మండల పరిధిలోని గొల్లపల్లి, ధర్మసాగర్ గ్రామాల్లో ఎంపీపీ విజయలక్ష్మీరమణారెడ్డి, జడ్పీటీసీ మాలతీకృష్ణారెడ్డి బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్‌తో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు.

### బీఆర్‌ఎస్‌కు మద్దతు ఇవ్వాలి

మొయినాబాద్ : సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్, బీజేపీ నాయకులు చీడ పీడ లాంటివారని అలాంటి వారిని తిరస్కరించాలని బీఆర్‌ఎస్ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. అభివృద్ధి చేస్తున్న బీఆర్‌ఎస్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శనివారం మండల పరిధిలోని కనకమామిడి, సజ్జన్‌పల్లి, మొయినాబాద్ గ్రామాల్లో ఆశీర్వాద యాత్ర నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కాలె శ్రీకాంత్, మాజీ జడ్పీటీసీ అనంతరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు స్వప్న, కనకమామిడి సర్పంచ్ జనార్ద న్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎంఏ రవూఫ్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు వెంకట్‌రెడ్డి, గణేశ్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్య క్షులు జయవంత్, బాల్‌రాజ్, ప్రధాన కార్యదర్శి నర్సింహాగౌడ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ జగన్‌మోహన్ రెడ్డి, సర్పంచ్‌లు రాఘవరెడ్డి, కుమార్, మనోజ్‌కుమార్, అంబాజీ రావు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మల్లేశ్, అర్జున్, మాజీ సర్పంచులు శ్రీహరియాద వ్, రత్నం, బీఆర్‌ఎస్ లీగల్ సెల్ మండల అధ్యక్షుడు సు రేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ యువజన విభాగం మండల అధ్య క్షుడు పరమేశ్, ఏఎంసీ డైరెక్టర్లు సంగం రాజూగౌడ్, రాము, మాజీ వైస్ చైర్మన్లు వెంకట్‌రెడ్డి, డప్పు రాజు, సీనియర్ నాయకులు షేక్ మహబూబ్, రాఘవేందర్‌యాదవ్, షాబాద్ ప్రవీణ్, షుకూర్, సంజీవరావు, కరణ్, వెంకటేశ్, చెన్నయ్యయాదవ్, రమేశ్, సునీల్ పాల్గొన్నారు.

### శేరిగూడలో..

శంకర్‌పల్లి : మండల పరిధిలోని శేరిగూడలో సర్పంచ్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి కాలె యాదయ్యను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శశిధర్‌రెడ్డి, ఉప సర్పంచ్ ఇంద్రసేనారెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు రాజేందర్, నాయకులు ప్రవీణ్‌కుమార్, గోపాల్, రాఘవేందర్‌రెడ్డి, మద్ది ప్రశాంత్, శేఖర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



శంకర్‌పల్లి : శేరిగూడలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

## రెండో రోజు రెండు నామినేషన్లు



బీఆర్‌ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య తరఫున అధికారికి నామినేషన్‌ను అందజేస్తున్న కాలె శ్రీకాంత్

రంగారెడ్డి, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ) : జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలకు శనివారం రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. చేవెళ్ల శాసనసభ స్థానానికి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య నామినేషన్ దాఖలు చేశారు. అభ్యర్థి తరఫున ఆయన కుమారుడు మొయినాబాద్ జడ్పీటీసీ శ్రీకాంత్ నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఇబ్రహీంపట్నం శాసనసభ స్థానానికి స్వతంత్ర అభ్యర్థి బాలచందర్ నామినేషన్ దాఖలు చేశారు. ఇప్పటివరకు ఇబ్రహీంపట్నం అసెంబ్లీకి రెండు నామినేషన్లు, చేవెళ్లకు రెండు నామినేషన్లు, కల్వకుర్తికి ఒక నామినేషన్ దాఖలు కాగా.. షాద్‌నగర్ అసెంబ్లీకి ఇప్పటివరకు ఒక్క నామినేషన్ దాఖలు కాలేదు.

## ఎన్నికల అబ్జర్వర్ల నియామకం

ఇబ్రహీంపట్నం, నవంబర్ 4 : అసెంబ్లీ ఎన్నికల నిర్వహణను పర్యవేక్షించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం రంగారెడ్డి జిల్లాకు సాధారణ పరిశీలకులను నియమించింది. అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పర్యవేక్షణకు జనరల్ అబ్జర్వర్లను నియమించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి ఆర్‌ఎస్ నినమ, ఎల్బీనగర్, మహేశ్వరం నియోజకవర్గాలకు స్వపనీల్, రాజేందర్‌నగర్, శేరిలింగంపల్లి నియోజకవర్గాలకు శిల్పాగుప్తా, చేవెళ్ల, కల్వకుర్తి నియోజకవర్గాలకు శిల్పాశర్మ, షాద్‌నగర్ నియోజకవర్గానికి చంద్రకాంత్ కృష్ణారావు డాంగేను నియమించారు.

**PUBLIC NOTICE**

**TO, WHOM SO EVER IT MAY CONCERN**

My client **SRI TRINADHA MITRA PENMETA, S/o. SRI BHASKARA RAJU PENMESTA,** Aged 47 years, Occ: Business, R/o. KUKATPALLY, HYDERABAD is sole and absolute owner of all that immovable Property admeasuring an Extant of 500 Square Yards or equalent to 418 square meters, situated in S.No. 145 (Block No. F4/9) within the boundaries of NORTH: Plot No. 51, SOUTH: Plot No. 55, EAST: 30 Feet wide Road, WEST: Plot No. 52, situated at Narsingi Village and Under Narsingi Muncipality, Gandipet Mandal, Rangareddy District, who purchased through Doc.No. 1459/2002, Dated 18 March, 2002 registered at SRO Rajendranagar from their lawful Vendor P.V.Kutumba Rao, Son of P.Nagaiah of Narsangi Village Rajendranagar Mandal, R.R. District.

it is stated that some unknown person/persons are publishing that they are having some agreements with **SRI TRINADHA MITRA PENMETA, S/o. SRI BHASKARA RAJU PENMESTA** are totally false and denied by my client, such creations, publishing of rumors shall be punishable under law, my client never executed any Agreements/MOUs with any persons regarding the above said Plot in S.No. 145 (Block No. F4/9) my client came to know that some unknown persons creating /fabricating false documents regarding the schedule property for unlawful gain without my client knowledge. My client states that till today he has not made any Agreements/MOU/GPA/GENERAL POWER OF AGP regarding this schedule property S.No. 145 (Block No. F4/9) with any person or persons.

I respectfully submit that my client never executed any Agreements/MOU/GPA/GENERAL POWER OF AGP regarding this schedule property S.No. 145 (Block No. F4/9). If any third parties made any Agreements/MOU/GPA/GENERAL POWER OF AGP as on date shall be null and void regarding this schedule property without consulting. Hence, I cautioned the public at large not to believe that rumors. if any person approach with fabricated, forged documents of my client property i.e., Plot in S.No. 145 (Block No. F4/9) and acts, approaches or pay or paid any amount to such unauthorized persons my clients shall not be responsible for their acts.....hence this notice.

**A.TATARAO,** Advocate
ENO. TS.588/1988
4252, Road No: 12, MIG-II, BHEL,
Hyd-502032, **Cell: 9441348799,**
Gmail.rao.taat@gmail.com

- వార్డుల్లో కదిలిన గులాబీ సైన్యం
- అభివృద్ధికి పట్టం కట్టాలని అభ్యర్థన

# వాడవాడలా కారు జోరు



షాద్‌నగర్‌టౌన్ : ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ నరేందర్, కౌన్సిలర్లు, నాయకులు



నందిగామ : చేగూరులో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

షాద్‌నగర్‌టౌన్, నవంబర్ 4 : షాద్‌నగర్ మున్సిపాలిటీలోని 28వార్డుల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజ్, కౌన్సిలర్లు, నాయకులు వాడవాడలా ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. తొమ్మిదిన్నర ఏండ్లలో షాద్‌నగర్ పట్టణం, నియోజకవర్గాన్ని ఎవరూ ఊహించని స్థాయిలో ఎమ్మెల్యే ఎంతో అభివృద్ధి చేశారని, మరోసారి అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అంతయ్య, బచ్చలి నర్సింహ, ఈశ్వర్‌రాజు, జీటీ శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, నాయకులు సుధాకర్, నర్సింహులు, శ్రీనివాస్, యాదగిరి, రాఘవేందర్ రెడ్డి, శరత్‌కృష్ణ పాల్గొన్నారు.

### ప్రచారంలో దూసుకపోతున్న కారు

షాద్‌నగర్‌రూరల్ : మండలంలోని 47గ్రామ పంచాయతీల్లో బీఆర్‌ఎస్ పార్టీ ప్రచారంలో దూసుకపోతున్నది. అధికారంలోకి వస్తే బీఆర్‌ఎస్ అమలు చేసే ప్రజా సంక్షేమ పథకాలను నాయకులు ఇంటింటికెళ్లి వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు.

### సంక్షేమానికి కేరాఫ్ బీఆర్‌ఎస్

కొత్తూరు : అభివృద్ధి, సంక్షేమానికి బీఆర్‌ఎస్ పార్టీ కేరాఫ్‌గా మారిందని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు దేవేందర్‌యాదవ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఏడో వార్డులో శనివారం బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి అంజయ్యయాదవ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రవీందర్, కౌన్సిలర్ శ్రీనివాసులు, ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్, జనార్దనాచారి, ఆంజనేయులు గౌడ్, లక్ష్మయ్య, గోవింద్‌రెడ్డి, శివకుమార్, రాజూయాదవ్, రాఘవేందర్, దాసరి నర్సింహ, వెంకటేశ్, శ్రీనుచారి, రవీనాయక్, నర్సింహ, బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు. మల్లాపూర్ తండాలో మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్‌నాయక్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమం లో పార్టీ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, చందర్‌నాయక్, తండా వాసులు మోహన్‌నాయక్, కిషన్ నాయక్, దేవీనాయక్, దేవేందర్ పాల్గొన్నారు.

### ప్రచారంలో బీఆర్‌ఎస్ దూకుడు

నందిగామ : అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్యయాదవ్‌కు మద్దతుగా బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్నారు. మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు.

**పబ్లిక్ నోటీసు**

మా క్లయింటు అయిన M/s.వి.వి.ఆర్ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్, తెలంగాణ, రిప్రెసెంటెడ్ బై చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (100% share holder) వాకా వాసుదేవ రావు వారి ఇంస్ట్రక్షన్స్ ప్రకారం ఇచ్చు పబ్లిక్ నోటీసు. మా క్లయింటు అయిన M/s. వి.వి.ఆర్ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్, వారు తెలంగాణ రాష్ట్రం లోను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోను చాలా సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ వ్యాపారము నిర్వహిస్తున్నారు, సదరు మా క్లయింట్ కంపెనీ పూర్వపు డైరెక్టర్ అయిన యక్కల అదిశేషు అను అతను మా క్లయింట్ కంపెనీ లో అక్రమాలకు పాల్పడుట వలన మా క్లయింట్ అతన్ని మందలించి నందున 2013 వ సంవత్సరములో మా క్లయింట్ కంపెనీ directorship కి resign చేసి వెళ్ళిపోయినాడు తదుపరి దుర్బుద్ధితో, మోసపూర్వితముగా వ్యవహరించుచూ కొంత మంది మోసపూరిత వ్యక్తులతో అనగా 1) పి. విజయ కుమార్, 2) మహంతి ప్రసాద్, 3) యడ్లపల్లి కార్తీక్ సురేష్ లతో చేతులు కలిపి మా క్లయింట్ కంపెనీకి సంబంధించిన స్థిరాస్తులను తప్పుడు దస్తావేజులు సృష్టించి సదరు మా క్లయింట్ కంపెనీకి మేనేజింగ్ డైరెక్టర్లు అని చెప్పి తిరుగుతూ కొంత మంది ప్రజలను నమ్మించి సదరు మా క్లయింట్ కంపెనీ ఆస్తులను అమ్ముటకు ప్రయత్నాలు చేయుచున్నారు అని తెలిసినది. కావున ఎవరైనా సదరు మా కంపెనీ కి సంబంధించిన స్థిరాస్తులను సదరు యక్కల ఆదిశేషు, యడ్లపల్లి కార్తీక్ సురేష్ మరియు ఇతరులు ఇంకా ఎవరైనా ద్వారా transaction చేసుకొని కొనుగోలు చేసుకున్న యడల మా క్లయింట్ కంపెనీ కి సదరు కొనుగోలు అమ్మకాలతో ఎలాంటి సంబంధములు లేవు మరియు మా క్లయింట్ కంపెనీ కి సదరు యక్కల ఆదిశేషు మరియు ఇతరులు ఎవరైనా transaction చేసిన డీడ్స్ కు ఎలాంటి బాధ్యులు, బద్ధులు కారు, సదరు మా క్లయింట్ కంపెనీకి సదరు యక్కల ఆదిశేషు మరియు ఇతరులకు ఎవరికి ఎలాంటి సంబంధం లేదు. అలాంటి లావాదేవీలు చట్టరీత్యా చెల్లవని యవన్మందికి తెలియచేయడమైనది.

మచిలీపట్నం
తేది: 04-11-2023

వై.వి.నాగభూషణరావు, వై.వెంకట రామయ్యనాయుడు
న్యాయవాదులు, సెల్: 98666 35657, 98489 86040
11/172, చెమ్మనగిరిపేట, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.